తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
బుధవారం
24 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :




**జోరుగా బెల్ట్ షాపుల దందా! నామ మాత్రపు తనిఖీలతో మామ అనిపిస్తున్న అధికారులు..**

## ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ఆగని
# అక్రమ మద్యం అమ్మకాలు!

వార్తా 2లో..




# సమన్వయంతో పని చేయాలి

-సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించాలి -నిఘా లోపం ఉండొద్దు
-ఎంసీసీ ఉల్లంఘనలపై వెంటనే కేసులు నమోదు చేసి నివేదిక ఇవ్వాలి
-విధులకు సిబ్బంది కేటాయింపులు పటిష్టంగా ఉండాలి -ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణ లక్ష్యం
-సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

వార్తా 2లో

**రాకపోకలకు సౌకర్యం కల్పించిన పోలీసు శాఖకి,మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వాహనదారులు సమస్యను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజలకు అధికారులకు, వారధిగా నిలుస్తూన్న జనం సాక్షి దినపత్రికకు అభినందనలు తెలిపిన పట్టణ ప్రజలు**

## జనం సాక్షితో తీరిన జనం సమస్య

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 23
దేవరకొండ పట్టణంలో ఐబీ వద్ద ట్రాఫిక్ పోలీస్ స్టాండ్ నేలకొరకడంతో లివేగంగా వస్తే అంతే సంగతులు– ప్రమాదకరంగా ట్రాఫిక్ పోలీస్ స్టాండ్‌లి అనే శీర్షికతో సోమవారం జనం సాక్షి పత్రికలో ప్రచురించిన విషయం విధితమే. ఈ సందర్భంగా దేవరకొండ పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో ట్రాఫిక్ పోలీస్ స్టాండ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిమెంట్ కాంక్రీట్ తో మరమత్తులు చేపట్టారు . వెంటనే సానుకూలంగా స్పందించి రాకపోకలకు సౌకర్యం కల్పించిన పోలీసు శాఖకి,మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో పట్టిపీడి స్తున్నా వివిధ రకాల సమస్యలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమాజ మార్పు కోసం అశేష కృషి చేస్తున్న జనం సాక్షి దినపత్రికకు దేవరకొండ పట్టణ ప్రజలు అభినందించారు.


జనంసాక్షి
వేగంగా వస్తే అంతే సంగతులు..
ప్రమాదకరంగా ట్రాఫిక్ పోలీస్ స్టాండ్












## పినపాక నియోజకవర్గంలో
# పర్యటించిన జిల్లా కలెక్టర్ అలా

**మణుగూరు, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
పినపాక నియోజకవర్గం లో మణుగూరు, పినపాక మండలాల్లో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పర్యటించారు. పినపాక మండలంలో పాండు రంగాపురం ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తు పనులు నిర్వహించి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. ఈ పనులన్నీ మే నెలలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో పినపాక మండలం జానంపేట ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన ఈవీఎం బాక్స్ స్ట్రాంగ్ రూమును, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వీరితోపాటు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## 2019 ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థులకు భారీగా నిధులు ఖర్చు చేసిన
# రిజర్వాయర్ కాంట్రాక్టర్లు?

రిజర్వాయర్ కోసమని ఇసుక, మట్టి, కంకర అక్రమ హైదరాబాద్ కు తరలించి అమ్మకాలు!
6,200 కోట్లతో నిర్మితమవుతున్న డిండి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ల కట్టడాలు నాణ్యమైనవేనా?
కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకం లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టేనా?
అప్పటి కాంట్రాక్టర్ ఇప్పుడు మంత్రి కాంగ్రెస్ ఆ సాహసం చేసేనా?

మర్రిగూడ, ఏప్రిల్ 23, జనంసాక్షి: డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం కృష్ణ నీటిని శ్రీశైలం జలాశయం నుండి లిఫ్ట్ చేసి నల్లగొండ జిల్లాలోని కరువు మరియు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు త్రాగునీరు అందించాలనేదే ముఖ్య ప్రభుత్వ ఉద్దేశం, 6,200 కోట్లతో నిర్మితమవుతున్న సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, లక్ష్మణ పురం, శివన్నగూడెం రిజర్వాయర్ల పరిధిలో టిఆర్ఎస్ హయాంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి, నాసిరకం పనులు, వ్యయం అంచనాలలు భారీగా వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తుంది, రిజర్వాయర్ కోసమని చెప్పి మట్టి ,ఇసుక, కంకర, నల్ల మట్టి హైదరాబాద్ కు తరలించి అక్రమ అమ్మకాలు సాగినట్లు తెలుస్తుంది, 2019 ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థుల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేశారని రిజర్వాయర్ కాంట్రాక్టర్లపై వస్తున్న ఆరోపణ? కాంగ్రెస్ ప్రభుత్వం దిండి ఎత్తిపోతల భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్లపై విచారణ జరిపేనా? లేక రిజర్వాయర్ కాంట్రాక్టర్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి! మరి కాంగ్రెస్ ఆ సాహసం చేసేనా కాలమే నిర్ణయిస్తుంది, రిజర్వాయర్లు టిఆర్ఎస్ నాయకులు భారీగా డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వ భూములను అక్రమంగా తమ పేరు రాయించుకొని నష్టపరిహారం కాజేసినట్లు తెలుస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్లపై విచారణ జరిపి జరిగిన పనులు సక్రమంగా జరిగాయా లేదా అన్న విషయాలపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు, వందల కోట్ల నిధులు పక్కదారి మళ్లినట్లు తెలుస్తుంది.



# ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ఆగని అక్రమ మద్యం అమ్మకాలు!

**జోరుగా బెల్ట్ షాపుల దందా!**

**నామ మాత్రపు తనిఖీలతో మామ అనిపిస్తున్న అధికారులు..**

లక్ష్మీదేవిపల్లి,ఏప్రిల్ 23 (జనం సాక్షి) : పల్లెల్లో బెల్టు దందా జోరుగా సాగుతోంది. ఓవైపు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ.. మద్యం విక్రయాలకు అడ్డుకట్ట పడటంలేదు. కిరాణా దుకాణాలు, చిన్నపాటి డబ్బాలను అడ్డాగా ఏర్పాటు చేసుకుని, మూడు ఫుల్ బాటిళ్లు.. ఆరు బీర్లు అన్న చందంగా బెల్టు దందా సాగిస్తున్నారు. కొందరు ఎన్నికల కోడ్ సాకుతో మరింత ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు మాత్రం నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారు. కొందరు వైన్స్ షాపుల యజమానులు సిండికేట్ గా ఏర్పడి సిండికేట్ లో ఎంత అడిగితే అంత మద్యం బెల్టుషాపుల వారికి విక్రయిస్తున్నారు. దీంతో పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి కొత్తగూడెం ఏరియాలోని గ్రామపంచాయతీలో వందలాది బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. వీటికి సిండికేట్ నుంచి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు.




**యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన..**

ప్రతి గ్రామంలో 10కి తక్కువ కాకుండా బెల్టుషాపులు ఉన్నాయి. ఎన్నికల వేళ బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు సాగిస్తూ.. యథేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. కొత్తగూడెం లోని ప్రధాన రహదారిపై ఉన్న సిండికేట్ నుంచి మద్యాన్ని తీసుకు వెళుతున్న ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. అక్కడక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటుచేసినా, మద్యం తరలింపునకు అడ్డుకట్ట పడటంలేదు. ఇటీవల పలు గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులపై పోలీసు కేసులు నమోదైనప్పటికీ.. మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి కొన్నిచోట్ల బహిరంగంగా మరికొన్నిచోట్ల గుట్టుగా అమ్మకాలు సాగిస్తున్నారు.. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే.. స్థానిక పోలీసులు పలు గ్రామాల్లో దాడులు నిర్వహించి, బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై నామ మాత్రపు కేసులు నమోదు చేశారు. ఈక్రమంలో బెల్టుషాపుల నిర్వాహకులు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దొంగచాటున విక్రయించే మద్యానికి ఇష్టారీతిగా ధరలు నిర్ణయిస్తున్నారు. ఒక్కో క్వార్టర్‌ను రూ.20 నుంచి రూ.50 వరకు ఎక్కువగా అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# గురుకుల పాఠశాలలో ఐదు గురు విద్యార్థులుకు సీట్లు



కల్లూరు ఏప్రిల్ 23(జనం సాక్షి). కల్లూరు పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి లో ఐదుగురు విద్యార్థులు సీట్లు సాధించారు. మంగళవారం విద్యా కమిటీ సమావేశంజరిగింది ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులు పి. జస్వంత్ , వి లక్ష్మీనారాయణ, ఎస్కే రఫీ, ఎం రౌతిక్, పి తిలక్, వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థుల్ని అందుకు సహకరించిన ఉపాధ్యాయలుని ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి నాగ పద్మ అభినందించారు. గత నెల వరకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ చేసిన నున్నా కృష్ణయ్య, సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాములు నాయక్, బి రాంబాబు, పి బాల యేసు, ఎస్ కే షహనాజ్ బేగం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# సమన్వయంతో పని చేయాలి

**సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించాలి**

**నిఘా లోపం ఉండొద్దు**

**ఎంసీసీ ఉల్లంఘనలపై వెంటనే కేసులు నమోదు చేసి నివేదిక ఇవ్వాలి**

**విధులకు సిబ్బంది కేటాయింపులు పటిష్టంగా ఉండాలి**

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణ లక్ష్యం**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ, భద్రతపై పోలీసు నోడల్ అధికారులతో, ట్రైనీ ఐపిఎస్ అధికారితో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలు, అక్రమ రవాణా అడ్డుకోవడం, స్వాధీనం వివరాలు, క్షేత్ర స్థాయిలో నిఘా, రూట్ మొబైల్స్ మార్గాల్లో భద్రత చర్యలు, చెక్ పోస్ట్ లలో తనిఖీలు, జిల్లాలో ఆకస్మిక రైడ్ లు, పాత నేరస్తులపై చర్యలు, ట్రబుల్ మాంగార్స్ బైండోవర్స్, ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు, కేంద్ర బలగాల నిర్వహణ, సిబ్బంది కేటాయింపులు మొదలగు అంశాలపై సమీక్షించి అధికారులకు సలహాలు సూచనలు అందించారు. పోలీస్ నోడల్ అధికారులు నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లలో లోపం తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలని కోరారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అను పకడ్బందీగా అమలు చేయడం, ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి, ఓటర్లకు భద్రత కల్పించడం ముఖ్యమని, ఎన్నికల విధుల్లో నీయమితులైన అన్ని స్థాయిల అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. సమాచారం ఎప్పటికప్పుడు చేరవేసుకునేలా ఉండాన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ మార్గాల్లో స్థితిగతులపై నిశితమైన అవగాహన కలిగి ఉండాలని, స్థానికత కలిగిన సిబ్బందిని పోలింగ్ బూత్ ల వద్ద, స్ట్రైకింగ్ ఫోర్స్ ల నందు విధులకు కేటాయించవద్దన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధారణ విధులు, ఫిర్యాదులపై కూడా దృష్టి సారించాలని అన్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో నిఘా ఉంచాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎల్లప్పుడూ పర్యటిస్తూ ఎన్నికల నియమావళిపై, ఎన్నికల భద్రత, కేసుల నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళా ఏలాంటి సంఘటనలు జరిగినా వెంటనే స్పందించేలా సిబ్బందిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన రక్షణ అంశాలను సవరించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్ ఏర్పాట్లు చెక్ చేసుకోవాలని. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే హెూమ్ గార్డ్స్, పోలీస్, పారామిలిటరీ కేంద్ర బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. చెక్ పోస్ట్ ల నందు పటిష్టంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, మండల, పట్టణ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు, నాఖా భంది కార్యక్రమాలతో ప్రజలతో మమేకమైన ఉండాలన్నారు. అక్రమ రవాణా, ఓటర్లను ప్రభావితం చేయడం, బహుమతులు పంచడం, తప్పుడు సమాచారం ప్రసారం చేయడం, సోషల్ మీడియా మానిటరింగ్, డబ్బుల పంపిణీ, మద్యం, డ్రగ్స్ వాటిపై పటిష్ట నిఘా ఉంచాలని పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలు పాల్పడితే కేసులు నమోదు చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని కోరారు. ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు తప్పవని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల్లో అందరూ వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 4 కోట్ల 54 లక్షల విలువ గల నగదు, ఇతరములు సీజ్ చేశామన్నారు. ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో మరో కోటి 13 లక్షల విలువ సీజ్ చేశారని చెప్పారు. ఇందులో 2 కోట్ల 26 లక్షలు నగదు, 10 లక్షల 65 వేల విలువగల మద్యం, ఒక కోటి 17 లక్షల విలువ ఆభరణాలు, ఒక కోటి విలువ గల ఎలక్ట్రానిక్ వస్తువులు, వస్త్రాలు, ఇతరములు సీజ్ చేశామన్నారు. ఈ సమావేశంలో హుజూర్ నగర్ నోడల్ అధికారి ఏఎస్పీ నాగేశ్వర రావు, సూర్యాపేట నోడల్ అధికారి డీఎస్పీ రవి, కోదాడ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, సీఐలు రాజశేఖర్, రజిత రెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్ఐ విష్ణుమూర్తి, ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో బిజెపి విస్తృతంగా ప్రచారం



తల్లాడ ఏప్రిల్ 23(జనం సాక్షి) భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపే లక్ష్యంగా తల్లాడ మండల పరిధిలో ని అన్నారుగూడెం, మల్లారం, మిట్టపల్లి ,వెంగన్నపేట గ్రామాలలో తల్లాడ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారంవిస్తృతంగా ఎన్నికలప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ,జిల్లా కార్యదర్శి తల్లాడ మండల ఇన్చార్జి మున్నా మిశ్రా పాల్గొని ఇంటింటికి తిరిగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీ ముందుకు పంపిన సైనికుడు అని తాండ్ర వినోద రావు కు కమలం పువ్వు గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, పేదల సంక్షేమమేలక్ష్యంగా ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేద ప్రజల అభ్యున్నతి కృషి చేశారని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావుకు ఓటు వేసి గెలిపిస్తే మన వెనుకబడిన ఖమ్మం మరింత అభివృద్ధి పదంలో తీసుకువెళ్తారని ఒక్కసారి తాండ వినోద రావు నుగెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు తోపాటుగా మండల ప్రధాన కార్యదర్శి గాధె కృష్ణారావు, నాయకులు ఎల్లంకి సుధాకర్, కే రామారావు, కట్కూరి రవితేజ ,చౌడ నాగేశ్వరరావు నరేష్, చౌడ నరసింహారావు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు..



మధిర ఆర్.సి ఏప్రిల్ 23. (జనం సాక్షి)
మంగళవారం స్కూల్ చివరి పని దినము కావడంతో శ్రీనిధి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యు.కే.జీ నుండి ఐదో తరగతి విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేస్తూ స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఐఐటి జేఈఈ ఎన్ఈఈటి లాంటి పోటీ పరీక్షలకు కావల్సిన విజ్ఞానాన్ని అందించే ముఖ్య ఉద్దేశంతో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ను ఇక్కడ స్థాపించామని, ఇక్కడ చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పై తరగతులలో బాగా రాణిస్తున్నారని, విశాలమైన ప్రాంగణంలో ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ బాల్యానికి తగిన విధంగా విద్యాబోధన చేస్తునరు.




## మానసిక దివ్యాంగుల కు అన్నదానం

మధిర ఆర్ సి ఏప్రిల్ 23 (జనంసాక్షి)
అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అనే నినాదంతో మధిర లోని మదర్ తెరిసా సేవాసదనంలోని వికలాంగులకు హనుమాన్ జయంతి సందర్భంగాఇల్లెందులపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ సూర్యదేవర కోటేశ్వర రావు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నిటికన్నా తృప్తినిచ్చే దానం అన్నదానం అని అన్నారు మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక వికలాంగులకు అన్ని విధాలుగా తోడ్పాటుగా ఉంటుందని అందులో ఉన్న అనాధలకు దాతలు విరివిగా దాన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత లు చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వర రావు , సీనియర్ జర్నలిస్టు మువ్వా రామకృష్ణ, మువ్వా మురళి పాల్గొన్నారు.

## మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమంలో మంగళవారం స్థానిక మండలం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. తొలిత బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, సారపాక టౌన్ కార్యదర్శి తిరుపతి ఏసోబు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ యువజన విభాగం ప్రెసిడెంట్ సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖమ్మం పార్లమెంట్ సీటు కమ్మవారికి కేటాయించాలి.. మల్లు భట్టి విక్రమార్క కి మా కృతజ్ఞతలు.. జిల్లా కమ్మ సంఘం నాయకులు మల్లాది వాసు...

మధిర ఆర్.సి ఏప్రిల్ 23. (జనంసాక్షి)



ఖమ్మం పార్లమెంట్ సీటును జిల్లాలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న కమ్మవారికి కేటాయించాలని జిల్లా కమ్మ సంఘం నాయకులు మల్లాది వాసు కేంద్ర కాంగ్రెస్ నాయకత్వానికి వినతితో కూడిన విజ్ఞప్తి చేశారు.ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, నాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీకి కమ్మ సంఘం నాయకులు జాతీయ నాయకుల ద్వారా వినతి చేశారు. రాష్ట్రంలో దాదాపుగా 25 నుండి 30 సీట్లలో గెలుపోటములను నిర్ణయించే స్థితిలో కమ్మ సామాజిక వర్గం ఉందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లాలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న కమ్మ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ సీటు కేటాయించాలని జిల్లా కమ్మ సంఘం నాయకులు మల్లాది వాసు తెలిపారు. ఇంతకుముందు జిల్లాలో బలమైన కమ్మ నేతలు పార్లమెంటుకు ఎన్నికై తమ ధ్వనిని పార్లమెంట్లో వినిపించారని దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం కమ్మవారికి తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంటు సీటును కేటాయించాలని కమ్మ సంఘం నాయకులు తరపున జిల్లా కమ్మ సంఘం నాయకులు మల్లాది వాసు కోరారు అంతేకాకుండా ఖమ్మం పార్లమెంటు సీటును తప్పనిసరిగా కమ్మవారికి కేటాయించాలని పట్టుబడుతున్న డిప్యూటీ సీఎం మరియు ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కమ్మ సంఘం నాయకులు తరపున మల్లాది వాసు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ సీటు కోసం జిల్లా కమ్మ సామాజిక వర్గం వారు ఎదురుచూస్తున్నట్లు వారు తెలిపారు అంతేకాకుండా బలమైన సామాజిక వర్గాన్ని దూరం చేసుకోకుండా ఎంపీ సీటును కేటాయించాలని కాంగ్రెస్ జాతీయ నాయకులకు మల్లాది వాసు విజ్ఞప్తి చేశారు.

## త్రాగునీటి కూలింగ్ ఫ్రిజ్ ను ప్రారంభించిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్..

**- ప్రయాణీకుల సౌకర్యార్థం 80 లీటర్ల త్రాగునీటి కూలింగ్ ఫ్రిజ్ ఏర్పాటు..**

**- రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో ...**

బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయితీ వారి అభ్యర్ధన మేరకు బస్టాండ్ ఆవరణంలో ఐటిసి అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారిచే ప్రయాణీకుల, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన సుమారు 80 లీటర్ల త్రాగునీటి కూలింగ్ ఫ్రిజ్ ను భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఐ టి డి ఏ. పి ఓ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అదరికీ చల్లని త్రాగునీరు సదుపాయం కల్పించినందకు రోటరీ క్లబ్ ను మరియు గ్రామ పంచాయతీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోసరీ క్లబ్ అధ్యక్షులు జయంతే కుమార్ దాసు, రొ. చెంగలరావు. రొ. ప్రపుల్ల సమంత సిగార్, రొ. నాగమల్లేశ్వరరావు, స్థానిక ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామ పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## పుస్తకాలపై పఠనాభిలాషను కలిగించిన ఉభయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

ఖమ్మం టౌన్,ఏప్రిల్ 23(జనంసాక్షి)
ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలల బుక్ రీడర్స్ క్లబ్ లు మరియు తెలుగు,హిందీ, ఇంగ్లీష్ శాఖలు సంయుక్తంగా ఆన్లైన్లో రీడింగ్ సెషన్ను నిర్వహించాయి. విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడం వారు చదివిన పుస్తకాలను సమీక్షించడం వంటి లక్ష్యాలతో సాగుతున్న రీడర్స్ క్లబ్ లు ఆన్లైన్లోనూ ప్రత్యక్షంగా ఆఫ్లైన్లోనూ విద్యార్థులతో పుస్తక పఠనాన్ని కొనసాగిస్తున్నాయి. నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఇరు కళాశాలల విద్యార్థులు వారి వారికి నచ్చిన పుస్తకాలను చదవడం ద్వారా ఇతర విద్యార్థులలో ఆయా పుస్తకాలపై పఠనా నాభిలాషను కలిగించారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. పద్మావతి, ఎస్.ఆర్. %డ% బి. జి. ఎన్. ఆర్. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాకీరుల్లా లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. ఆర్. సీతారాం, అంజనీ సరస్వతి, కృష్ణవేణి పోట్ల మరియు ఇంగ్లీష్, హిందీ మరియు తెలుగు శాఖల అధ్యాపకులు ఇంకా ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పుస్తకాలను చదివిన విద్యార్థులు: కొత్తా అమూల్య, మాసబోయిన అంకిత, కంది కీర్తన, కుంజన్ రాజ్ పురోహిత్, ఇ. ఉదయశ్రీ (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల) సాత్విక్, మనోజ్, సల్మా, మేఘన మరియు ఖ్యాతి (ఎస్ ఆర్ & బి జి ఎన్ ఆర్).

## మండల మైనార్టీ కార్యదర్శిగా షేక్ బిహారీ బాబా నియామకం..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నుంచి మైనార్టీ కార్యదర్శిగా షేక్ బిహారీ బాబా ను జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్ ఖాన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఉన్న నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఐసీసీ నెంబర్, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, డిస్టిక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, యువ నాయకులు పొదేం మధు కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరటం ఖాయమని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థుడు బలరాం నాయక్ నేనని ప్రజలు గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయనన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

- ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- డ్రైనేజీ కొలతలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించండి
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా





పినపాక, ఏప్రిల్ 23(జనం సాక్షి):
వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం పినపాక మండలంలో ఆమె పర్యటించారు. పాండురంగాపురం ,జానంపేట పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరైన పనులను మే నెల ఆఖరుకల్లా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జానంపేట గ్రామపంచాయతీ సాయి నగర్, సుందరయ్య నగర్ గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 23 గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ కొలతకు మించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు వస్తున్నాయని డ్రైనేజీ వరకు వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్య నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, పిఆర్ ఏఈ రేనాల్డ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి మళ్లీ మోడీ ప్రధాని కావాలి..

- భారత దేశ కీర్తిని నలు దిశలా చాటిన ప్రధాని మోదీ..
- కోడే బోయిన రవి పటేల్..



బూర్గంపహాడ్ ఏప్రిల్ 23 (జనంసాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఓటర్లతో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కోడెబోయిన రవి పటేల్ మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి దిశలో పరుగులు పెట్టాలంటే మోదీ భారత దేశ ప్రధానిగా ఉండాలని ఆయన అన్నారు. భారత దేశ కీర్తి పతాకాన్ని నలుదిశలా చాటి, దేశ భవిష్యత్, ప్రజల సంపద పెరగటానికి అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఆదర్శ ప్రాయుడు ప్రధాని మోడీ అని అన్నారు. విదేశీ శక్తుల చేతుల్లో చిక్కిన అభినందన్ ను, పాకిస్థాన్ చేతిలో చిక్కి ఉరి శిక్షపడిన 16 మంది భారతీయ జాలర్లను నా దేశస్తులకు ఉరి శిక్షను వేసే అధికారం నీకెక్కడిదిరా అంటూ మన దేశానికి రప్పించి ప్రాణ భిక్ష పెట్టిన మోడీ కి భారతీయులు రుణ పడి ఉండాలన్నారు. మోడీ సాహసం అనిర్వచనీయం, మోడీ పేరు వింటేనే దాహుద్ ఇబ్రహీం లాంటి మాఫియాలు తోక ముడుచుకొని చీకట్లో తల దాల్చుకొని బ్రతకాల్సిన పరిస్థితి వచ్చిందని, మత కల్లోలాలు, బాంబ్ బ్లాస్టింగ్ లు మన రాష్ట్రంలో, దేశంలో కనుమరుగైయ్యాయని, దేశ ప్రజలు సుఖ సంతోషాలతో, స్వేచ్ఛగా జీవిస్తున్నారని, జయహో మోడీ అంటూ ప్రజలు కీర్తిస్తున్నారని, ప్రజలు మెచ్చే మోడీని మళ్ళీ ప్రధానిని చేయ వలసిన బాధ్యత ప్రతి భారతీయుని పై ఉన్నదన్నారు. ఇక్కడ సీతారాం నాయక్ ను గెలిపించుకుంటే కేంద్ర మంత్రిగా అవకాశం వస్తుందన్నారు. మోడీ పాలనలో మన ప్రాంతం అభివృద్ధి చెందు తుందని రవి పటేల్ ఆశాభావం వ్యక్తంచేశారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.రవీందర్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కేవీఎస్.హరీష్ బాబు,**



దేవరకొండ, జనం సాక్షి ఏప్రిల్ 23
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కేవీఎస్.హరీష్ బాబు, తో అధ్యక్షుడు ఎన్ వీ టీ కలసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలు గ్రామాల నుంచి కోర్టు పనుల నిమిత్తం వచ్చే వారికి వేసవి తాపాన్ని తట్టుకోవడం కోసం ఈ చల్లని నీళ్లు ఎంతో అవసరమని అన్నారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసు కోవాలని అన్నారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, ఎస్ ఎఫ్ ఐ వెంకటేష్, డాన్స్ మాస్టర్ జగన్, కరెంట్ వెంకటేష్, న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, వనం జగదీశ్వర్, రాములు, ఉప్పల రమేష్, యాదయ్య, రవికుమార్, శ్రీకాంత్, గణేష్, ఎర్ర కృష్ణ ,ఎల్ కనకదుర్గ, వి పుష్పలత ఎం.సురేష్ ,కే శ్రీను, ఎన్ సురేష్. కోర్టు సిబ్బంది శ్యామ్, గోవర్ధన్, మధు, మొహమ్మద్ అబ్దుల్ ఖాజీమ్,క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో వాస్తు, జ్యోతిష్యం, వేద పాఠశాల తరగతులు ప్రారంభం..



మణుగూరు, ఏప్రిల్ 23 (జనంసాక్షి):
మణుగూరు మండలం, గుట్ట మల్లారం గ్రామం, జయశంకర్ నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ అనంత సద్గురు ఆత్మబోధాఅమృత గాయత్రి జ్ఞానపీఠం (ఆశ్రమం)లో ఉచిత వేద పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నామని ఆశ్రమం వ్యవస్థాపక ధర్మకర్త బ్రహ్మశ్రీ దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా మణుగూరులో వేద పాఠశాల స్థాపించి ఆధ్యాత్మిక విద్యను అందించే అవకాశం రావటం నా అదృష్టంగా భావిస్తున్నాను. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆంగ్ల విద్య కు ఆకర్షితులై తెలుగు విద్య కు దూరమవుతున్నారు.ఈ క్రమంలో మణుగూరులో వేద పాఠశాల స్థాపించటం జరిగింది. ఈ ఆశ్రమం లో ఉచితంగా వేద స్మార్త వాస్తు జ్యోతిష్యం కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బ్యాచ్ మే ఒకటి న ప్రారంభం కానుంది. దీంతో పాటు ఉచితంగా ఉపనయనం చేయబడును. అవసరం ఉన్నవారు ఆశ్రమాన్ని సందర్శించగలరు. తెలుగు చదవటం,వ్రాయటం వచ్చిన వారు అర్హులు. వయస్సు 12 నుంచి 15 లోపు ఉండవలెను. గడువు తేది జూన్ ఒకటో తేదీన ముగుస్తుందని తెలిపారు.ఆసక్తి కలిగి వారు ఈ క్రింది చరవాణి నంబర్ 9440327691, 8247880722, 9963172181 కి కాల్ చేసి సంప్రదించగలరు.

# కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ విజయవంతం చేయండి

## ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి :
కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు బుధవారం కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్ వేయనున్నారని ఉదయం 10:30 గంటలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి క్లాక్ టవర్ మీదుగా భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని నామినేషన్ సమర్పణ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు క్లాక్ టవర్ సెంటర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని ఈ నామినేషన్ మరియు బహిరంగ సభలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి నల్గొండ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటామని 17 ఎంపీ స్థానాల్లో 14 ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థులకు గెలవడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని



పినపాక, ఏప్రిల్ 23(జనం సాక్షి):
క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు .మంగళవారం పినపాక మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు, తల్లిదండ్రులకు క్షయా వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం నయం కాకపోయినా, చెమటలు పట్టడం, బరువు పెరగకపోవడం, బరువు తగ్గడం, ఆలసట, నీరసం, వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మొదటిలోనే గుర్తించడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# నేటి నుండి అన్ని స్కూళ్లకు వేసవి సెలవులు

### ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్




కొండమల్లేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి : నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భానుడు భగ భగ లాడుతున్నాడు ఎండలతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులు ఎప్పటి నుంచో వెల్లడించిందని ఈ నెల 24 నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు జూన్ 11వ తేదీ వరకు సెలవులుగా విద్యాశాఖ పేర్కొంది 2024-25 విద్యా సంవత్సరానికి గాను జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పున: ప్రారంభమవుతాయని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు దాదాపు 48 రోజుల పాటు విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించారన్నారు వేసవి సెలవులు అనంతరం జూన్ 12న తిరిగి స్కూళ్లను తెరుస్తున్నట్లు వెల్లడించారు మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లాస్ట్ వర్కింగ్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రగతి పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో జాగ్రత్తగా ఉండాలని కుంటలు, చెరువులు, బావులలో ఈతలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆటపాటలతో పాటు చదువు మీద కూడా శ్రద్ధ వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో సముద్రాల సీనయ్య, కొర్ర లోక్య నాయక్, సూర్య నాయక్, నల్ల నరసింహ, జగదీష్, చంద్రయ్య, ఎబినైజర్, సంపత్ కుమార్, సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయండి..

### పారేపల్లి శేఖర్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



నేరేడుచర్ల(జనంసాక్షి):
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. మంగళవారం నేరేడుచర్ల లో జరిగిన సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు కార్మిక, కర్షక వర్గం ప్రతిన బూనాలని కోరారు. ప్రాణాలకు తెగించి పోరాడి తెచ్చుకున్న 8 గంటల పని విధానాన్ని రూపుమాపాలని చూస్తూ, కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ కార్పోరేట్ శక్తులకు ఆదానీలకు అంబానీలకు అమ్మి కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ, కమ్యూనిస్టులు పోరాడి తీసుకొచ్చినజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చూస్తుందని, తీసివేయాలని, తాను అధికారంలోకి వస్తే ఏటాకోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ, పది సంవత్సరాల కాలంలో ఒక ఉద్యోగం ఇవ్వకపోగా నిరుద్యోగులతో జీవితాలతో ఆటలాడుకున్నాడని, నోట్ల రద్దు చేసి నల్లధనాన్ని తీసుకొస్తానన్న మోడీ భూస్వాములు కార్పొరేట్ సంస్థలు దాచుకున్న నల్లధనాన్ని తెల్లధనంగా మార్చేందుకు తోడుపడ్డాడని అన్నారు.ప్రతి భారతీయుడు ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని ఒక్క రూపాయి కూడా వేయలేదని అన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ భారతదేశ లౌకిక తత్వాన్నికి విఘాతం కలిగిస్తూ భారత రాజ్యాంగం మార్చి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు.రాముడు పేరుతో రాజకీయం చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్న మోడీకి కార్మికులు కర్షకులు విద్యార్థులు యువకులు, మేధావులు మహిళలు అందరూ కలిసికట్టుగా బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే నినాదంతో మే 1న కార్మికులు, కర్షకులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి సభలు జరిపి మేడేని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి నీలా రామ్మూర్తి అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ పట్టణ కమిటీ సభ్యులు కుంకు తిరపతయ్య, అనగంటి మీనయ్య, కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, వాసా సంపత్, సట్టు.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి



నల్గొండటౌన్, ఏప్రిల్ 23(జనంసాక్షి) పార్లమెంట్ ఎన్నికలు నామినేషన్ సమయంలో అభ్యర్థుల, వారి స్టార్ కంపైనర్ మరియు ఎవరైనా నామినేషన్ల సమయంలో సభలు, ర్యాలీలు నిర్వహించెటప్పుడు పోలీసు వారి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీ నేతల బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించే సమయంలో ఇతర పార్టీ నేతలు చెడగొట్టే ఉద్దేశ్యం తో అక్కడ తమ అనుచరులతో అల్లరి చేయటం , గొడవలు సృష్టించటం, అభ్యంతరకరం గా ప్రవర్తించటం చేయరాదు. నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎవరైనా ప్రజలను ఆకర్షించడానికి కార్యక్రమాలు చేపట్టడం లేదా ప్రజలను ప్రేరేపించడం చేయరాదు. పోటీలో ఉన్న అభ్యర్థి వ్యక్తి గత ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో లేదా ఎవరైన అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకునే విధంగా అప వాదులు వేయడం,ప్రకటనలు ఇవ్వడం లాంటివి చేయకూడదు. పై ఉల్లంఘ లను అతిక్రమిస్తే ఐపీసీ సెక్షన్స్ 188, 505(2),171జి , ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్స్ 123,127 మరియు ఇతర చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేయబడతాయి అని అన్నారు.

# గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష

నల్గొండటౌన్, ఏప్రిల్ 23(జనంసాక్షి)
జై తెలంగాణ నినాదాలతో స్థానిక లక్ష్మీ గార్డెన్స్ నుండి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నేతృత్వంలో నల్లగొండ జడ్పీ చైర్మన్, బండా నరేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగ యాదవ్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్, కంచర్ల భూపాల్ రెడ్డి, సూర్యాపేట జెడ్పి వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు రామచంద్ర నాయక్, కటికం సత్తయ్య గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి తదితరులతో కలిసి భారీ బైక్ ర్యాలీతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అంతకుముందు కంచర్ల కృష్ణారెడ్డి తమ స్వగ్రామం ఉరుమడ్లలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మాతృమూర్తి కౌసల్య కి పాదాభివందనం చేసి, వారి చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు స్వీకరించారు. వాన్నె చెప్పుతో కొట్టేందుకు అని రైతులు రెడి గా వున్నరు.నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు ఈ మంత్రులుఈ ఎన్నికల్లో ఎగిరెది గులాబీ జెండారాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తోంది గులాబీ జెండా.కేసీఆర్ మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు, వాళ్ళను తన్ని తరిమేసెందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు సాగర్ నీళ్లను దోచుకుపోతుంటే మంత్రులు బైపాస్ చేస్తున్నారు.కనీస సోయి లేకుండా వ్యవహరిస్తున్నారు సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదురేవు రేవంత్ రెడ్డి జిల్లా కు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలి.ఇంకా ఈ ర్యాలీలో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో గల వివిధ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు ఎంపీపీలు పట్టణ మండల పార్టీ కమిటీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ, పట్టణ,గ్రామ కమిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

### రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు : జిల్లా కలెక్టర్..ఎస్ వెంకట్రావు



తుంగతుర్తి ఏప్రిల్ 23 (జనం సాక్షి) రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఈ విషయంలో ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను వివరాల్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఐకెపి నిర్వాహకులను కోరారు. బరిష్ విషయంలో రైతులు అధైర్య పడవద్దని మొబైల్ ఓటీపీ ద్వారా కూడా ధాన్యం అప్ లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు వచ్చింది ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈసారి ఆర్డీవో సహకారంతో 40 టన్నుల ధాన్యాన్ని రవాణా లారీలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారుల పర్యవేక్షణతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత. తాసిల్దార్ రమణారెడ్డి లతోపాటు ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

# హనుమాన్ విజయ యాత్ర..

చింతపల్లి ఏప్రిల్ 23(జనం సాక్షి): చింతపల్లి మండలం కేంద్రంలో వీర హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ నిర్వహించే హిందూ శక్తి ప్రదర్శన ర్యాలీ. హిందూ భరోసా ర్యాలీ ఇది. ధర్మ పరిరక్షణకు హిందూ.. ఐక్యతకు నిదర్శనం ఈ ర్యాలీ. ఏటా చైత్ర మాసంలో వచ్చే హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా యువకులు , భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి.కాషాయ వస్త్రాలు ధరించి గ్రామ పురవీధులలో హనుమాన్ విగ్రహాని ఊరేగించే ప్రతి గడపగడపకు హైందవ ధర్మాన్ని కాపాడుకోవాలని బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తెలిపారు... ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు గ్రామ హిందూ బంధువులు అందరూ తదితరులు పాల్గొన్నారు.